క్లుప్తంగా

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదోని అర్బన్ : ప్రజలు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ నరేష్ కోరారు. శుక్రవారం బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును స్థానిక బ్రాంచ్‌లో నిర్వహించారు. బ్యాంకులో ఉన్న స్కీమ్స్, పథకాలు, రుణాలు, బీమా గురించి, ఎంపీ రూరల్ ఫో ఆర్గనైజేషన్ కళాజాతా బృందం వారు పాటలు, మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు. సిబ్బంది చరిత, సుబ్బాయమ్మ, శివుడు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో ద్వాదశి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో మూలబృందావనం

మంత్రాలయంరూరల్ : శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం ద్వాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మఠం అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు తరలి రావడంతో మఠం పరిసరాలు రద్దీగా మారాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో మూలబృందావనానికి వేకువజామునుంచి విశేష పూజలు చేపట్టారు. సాయంత్రం ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయులను చెక్క, వెండి, బంగారు రథాలపై అధిష్ఠింపజేసి ప్రాకారంలో ఊరేగించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

కౌతాళం: బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకరించాలని బదినేహాల్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ధనుంజయ కోరారు. శుక్రవారం స్థానిక బ్యాంక్ అవరణలో రైతులు, పొదుపు సంఘాల సభ్యులతో ఆర్థిక అక్షరాస్యతపై అవగహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా ఉండాలన్నారు. దీని ద్వార ప్రధానమంత్రి జన్ ధన్ భీమా పథకం ద్వారా బీమా సౌకర్యం లభిస్తుందని, నగదు రహిత లావదేవీలు జరిపేందుకు రూపే కార్డును వినియోగించాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

కోసిగి: మండలంలోని గౌడగల్లు గ్రామంలో చిలకప్ప అనే రైతుకు చెందిన గడ్డివామి శుక్రవారం దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కుమ్మరి రాజు తన దిబ్బకు నిప్పు పెట్టి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో పక్కనున్న గడ్డివాముకు మంటలు విస్తరించాయి. పశువుల కోసం నిల్వ ఉంచుకున్న గడ్డి దగ్ధం కావడంతో రాజుపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

ఆదోని అర్బన్ : ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెట్టరాదని, కళాశాల ఫీజు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని చెప్పడం సరికాదని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్ఎఫ్) నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గది వద్ద ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా కన్వీనర్ ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్, డివిజన్ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వలసలు వెళ్లారని, ఫీజల పేరుతో పేద విద్యార్థులను వేధించడం తగదని, కళాశాలకు సంబంధించిన ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామంటూ ముడిపెట్టడం సరికాదన్నారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలో ఉన్న బాలికల హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని కోరారు. అనంతరం అధ్యాపకుడు సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు వంశీ, ప్రదీప్, ప్రభాకర్, మోహన్, నాగేష్ పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం



రక్తదాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

కౌతాళం: రక్తదానం మహాదానం అని ఎస్‌ఐ నరేంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గోపి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తం దానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు సూచించారు.మండల మైనారిటీ అధ్యక్షుడు ఇద్రూస్‌బాషా, ట్రస్టు సభ్యులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

కల్లుమఠం పీఠాధిపతిగా గురుసిద్ధయ్య స్వామి



గురుసిద్ధయ్య స్వామికి పట్టాభిషేకం చేస్తున్న డీసీ రాణాప్రతాప్



కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మఠాల పీఠాధిపతులు

ఆదోని అర్బన్ : పట్టణంలోని కల్లుమఠం పీఠాధిపతిగా గురుసిద్ధయ్య స్వామి వారిని శుక్రవారం నియమించారు. పీఠాధిపతిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ రాణాప్రతాప్, వివిధ మఠాలకు పీఠాధిపతులు పట్టాభిషేకం చేయించి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు కల్లుమఠం బోళ బసవ మహాస్వామి 4వ పుణ్య సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాల్తూరు రౌడుకుంది పీఠాధిపతులు జగద్గురు కరిబసవ రాజేంద్రమహాస్వామి, చెన్నవీర మహాస్వామి, శివయోగి శివాచార్యమహాస్వామి, శివహంస ప్రభుస్వాములు ఆధ్యాత్మిక విషయాలను భక్తులకు వివరించారు. వారు మాట్లాడుతూ ఎంతో తపోధనం ఉంటే తప్ప పీఠాధిపతి కాలేరని చెప్పారు. కార్యక్రమంలో కల్లుమఠం సేవాసమితి నాయకులు సుగూరప్ప, మల్లికార్జున, శరణప్ప, హెగ్గటి ప్రతాప్, అవటి సుగురప్ప, కొంతనూరు రమేష్, యాడవల్లి సిద్దరామప్ప, హొత్తూరు విశ్వనాథ్, దేశాయ్ చంద్రన్న, హాల్వి మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న వైద్యులు

ఆదోని అర్బన్: విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు కృష్ణమూర్తి, ఉషారావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆదోని లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఆరేకల్‌లోని బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు. వారు మాట్లాడుతూ కంటి జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎక్కువగా టీవీ, ఫోన్‌లు చూడడం, అలాగే ఎక్కువ వెలుతురు చూడటం మంచిది కాదన్నారు. దంత సమస్యల గురించి డాక్టర్‌లు అల్తాఫ్‌హుసేన్, వినయ్‌కుమార్ మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పండ్లను శుభ్రం చేసుకోవాలన్నారు. అతి శీతలంగా, అలాగే అతి వేడిగా ఉండే పదార్థాలు తీసుకోరాదని చెప్పారు. దాదాపు 40 మందికి దంత పరీక్షలు, 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఇండియా మిడిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఉషారావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి, సభ్యులు గోవిందరావు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ అగ్రి ల్యాబ్ పరిశీలన



ఆదోనిలో సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న మల్లికార్జునయ్య

ఆదోని రూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సముదాయంలోనున్న వైఎస్సార్ సమీకృత వ్యవసాయ ల్యాబ్‌ను ప్రాంతీయ కోడింగ్ సెంటర్ వ్యవసాయ ఉప సంచాలకులు మల్లికార్జునయ్య శుక్రవారం పరిశీలించారు. ల్యాబ్‌కు సంబంధించిన వివిధ జిల్లాల నుంచి వచ్చిన విత్తన మరియు ఎరువుల నమూనాలు పరీక్షించిన విధానం, ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆదోని సబ్‌డివిజన్‌కు సంబంధించిన విత్తన, ఎరువుల నమూనాలను ఎక్కువ సంఖ్యలో పరీక్షించాలని, ఫలితాలను త్వరితగతిన రైతులకు అందజేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆదోని వ్యవసాయ సహాయకులు ఎం.గిరీష్, జిల్లా వ్యవసాయ కార్యాలయ సహాయ సంచాలకులు బాలవర్ధిరాజు, వ్యవసాయ అధికారిణి జయలక్ష్మి, ఏఈఓలు పాల్గొన్నారు.

మంత్రాలయం రూరల్: మండల కేంద్రంలోని డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెక్ ల్యాబ్‌ను ప్రాంతీయ కోడింగ్ సెంటర్ వ్యవసాయ ఉప సంచాలకులు మల్లికార్జునయ్య, ఏడీఏ అగ్రామి, బాలవద్రిరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించి ల్యాబ్‌లో అందుతున్న సేవలు విత్తన పరీక్ష విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ల్యాబ్ ఏవో అనిల్‌కుమార్, ఏఈవో శ్రీధర్, శ్రీనివాసులు ఉన్నారు.

సాయి మందిరంలో నేడు ప్రత్యేక పూజలు



సాయిరాత్రి వేడుకలకు ముస్తాబయిన బాబా మందిరం

కోసిగి: స్థానిక ఉరుకుంద క్రాస్ రోడ్డులో వెలసిన సాయిబాబా సేవా ఆశ్రమంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం సాయి రాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు సాయి రుత్విక్ గట్టు రమేష్, సాయి సేవక్ పాండురంగ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతితో సాయి రాత్రి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. 6.30గంటలకు విరాట్ సాయి స్తోత్ర పఠనం, సాయిబాబా వారి భజన పాటలు, సత్సంగ ప్రసంగం, రాత్రి 9 గంటలకు అమ్ముల సాంబశివరావు గారి ప్రసంగం, 11గంటల నుంచి 19వ తేదీ ఉదయం 6గంటల వరకు అఖండ శిరిడిసాయి సంకీర్తన నిర్వహించనున్నట్లు వివరించారు.

మున్సిపాలిటీ స్థలాల పరిశీలన



ఇందిరానగర్‌లో ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్, టీపీఓ

ఆదోని టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాలను కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, టీపీఓ శ్రీనివాసులు, వార్డు ప్లానింగ్ సెక్రటరీ శుక్రవారం పరిశీలించారు. 42 వార్డుల పరిధిలో మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకుని వాటికి కంచెలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. చాలా ప్రాంతాల్లో స్థలాలు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని, వాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. లేఅవుట్ ఓపెన్ స్థలాలను పరిశీలించామన్నారు. ఎంఐజీ ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద తాగునీటి సరఫరాకు చెందిన మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేశారు. అలాగే రాంజల ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించి, రా వాటర్‌ను ఫిల్టర్ చేయడంలో అధికారుల పనితీరుపై ఆరా తీశారు. నీటిని శుద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించవద్దని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు.

22న మారెమ్మ దేవర

ఎమ్మిగనూరు: మండల పరిధిలోని రాళ్లదొడ్డిలో ఈనెల 22న మారెమ్మ దేవర ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు కరుణాకర్‌రెడ్డి, రంగస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

- ఆస్పరి చెరువుకు వర్షపు నీరు చేరేందుకు మార్గం

ఉపాధి పనులతో కాలువకు మోక్షం



సుబ్బమ్మ కాలువలో పూడికతీత పనులు చేపట్టిన శంకరబండ ఉపాధి కూలీలు

ఆస్పరి: మండలంలోని శంకరబండ గ్రామం నుంచి ఆస్పరి చెరువుకు వర్షపు నీరు చేరే సుబ్బమ్మ కాలువ ఎన్నో ఏళ్లుగా పూడికతీత పనులు చేపట్టకపోవడంతో గడ్డి, ముళ్లకంపలు, రాళ్లతో నిండిపోయింది. దీంతో వర్షపు నీరు చెరువులోకి చేరకుండా వృథా అయ్యేది. ఉపాధి హామీ పథకం కింద కాలువలో పనులు చేపట్టి శుభ్రం చేస్తుండడంతో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు అవకాశం లభించింది. రూ.4.20 లక్షల ఉపాధి నిధులతో 4 మీటర్ల వెడల్పు, 1200 మీటర్ల పొడవుతో కాలువలో 2,880 క్యూబిక్ మీటర్ల మేర పూడిక తీసే పనులు చేపట్టినట్లు ఏపీఓ కృష్ణమోహన్ తెలిపారు. నెల రోజుల నుంచి 50 మంది కూలీలతో పనులు చేయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 800 మీటర్ల పొడవునా 1,920 క్యూబిక్ మీటర్ల పూడిక తీయించినట్లు చెప్పారు. మిగతా పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని ఫీల్ అసిస్టెంట్ దేవదాసు చెప్పారు. ఈ కాలువ పూడిక తీయడం వల్ల శంకరబండ పొలాల నుంచి వచ్చే వర్షపు నీరు నేరుగా ఆస్పరి చెరువుకు చేరేందుకు ఆస్కారం ఏర్పడింది. చెరువు నిండితే ఆస్పరి పట్టణంతో పాటు మండలంలోని చొక్కనహళ్లి, పత్తికొండ మండలంలోని అటికెలగుండు, నలకదొడ్డి గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు పుష్కలంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఒక్కసారి చెరువు నిండితే మూడేళ్ల పాటు తమ బోర్లలో నీరు తగ్గదని పేర్కొంటున్నారు. ప్రస్తుతం కాలువలో పూడిక తీస్తుండడంతో ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్ బందోబస్తు మధ్య పెళ్లి ఊరేగింపు



సంతెకూడ్లూరులో డీఎస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఆదోని రూరల్ : మండలంలోని సంతెకూడ్లూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఓ వర్గానికి చెందిన పెళ్లి ఊరేగింపు (మెరవని) కార్యక్రమం భారీ పోలీసు బందోబస్తు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన శాంతమ్మ, శివయ్య దంపతుల కుమార్తె మీనాక్షి (పావని), ఆదోని మండలం విరుపాపురం గ్రామానికి చెందిన సుశీలమ్మ, ప్రకాష్ దంపతుల కుమారుడు గాబ్రియేల్‌కు వివాహం జరిగింది. ఈ మేరకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించుకుంటామని, అక్కడ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని పెళ్లి పెద్దలు, వారి బంధువులు పోలీసు ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు. ఇందులో భాగంగా ఆదోని డీఎస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో తాలూకా సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మిగనూరు తాలూకా సీఐ మధుసూదన్, ఆలూరు సీఐ ఈశ్వరయ్య, ఎస్‌బీ ఎస్‌ఐ రామాంజులు, తాలూకా ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి, పెద్దతుంబళం ఎస్‌ఐ రమేష్ బాబు, వన్‌టౌన్ ఎస్‌ఐ ప్రహ్లద, త్రీటౌన్ ఎస్‌ఐ జయశేఖర్, ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో బందోబస్తు నిర్వహించారు. ఆర్‌ఐ జయరామిరెడ్డి, వీఆర్వో చిన్న ఈరన్న, ఆర్‌ఐ జయరామిరెడ్డి తదితరులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

విద్యుదాఘాతంతో బాలుడికి గాయాలు



గాయపడిన లింగారెడ్డి

కౌతాళం: స్థానిక హనుమన్‌నగర్‌లో విద్యుదాఘాతంతో బాలుడికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు.. హనుమేష్, రేణుకలకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు లింగారెడ్డి మధ్యాహ్నం ఇంటి వెనుకనున్న విద్యుత్ తీగలపై పావురాలు కూర్చొనగా వాటిని పట్టుకోవడానికి మిద్దెపై ఎక్కి కర్ర సహాయంతో విద్యుత్ తీగలను కదిలించే క్రమంలో ఒక్కసారిగా షాక్‌కు గురై మంటలు వ్యాపించి గాయాలపాలయ్యాడు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదోని ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ట్రాన్స్‌కో ఏఈ నరసన్న ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి కృషి

ఆలూరు: వైఎస్సార్‌సీపీ నుంచి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ స్వామి పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం వివిధ మండలాలకు చెందిన సచివాలయ, మండల కన్వీనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను గెలించుకోవడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ విధివిధానాలు, చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలన్నారు. సమావేశంలో ఆయా మండలాల కన్వీనర్లు వీరేష్, పెద్దయ్య, షఫిఉల్లా, భీమప్ప, సచివాలయ కన్వీనర్లు ఈరన్న, రాజారెడ్డి, వెంకన్న, మల్లికార్జున, పట్టభద్రులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఆలూరు రూరల్: విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆలూరు ఏఈ లోకేష్ కోరారు. మండలంలోని హత్తిబెళగల్ రహదారిలో విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉండడంతో గ్రామస్తుల వినతి మేరకు శుక్రవారం సిబ్బందితో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు కోసం దళారులను ఆశ్రయించవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఉచితంగా విద్యుత్ మీటర్ మంజూరు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని లేఅవుట్లలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చినట్లు చెప్పారు. సేవల్లో అంతరాయం ఏర్పడితే ఫోన్ 94408 13390 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ఎమ్మిగనూరు: మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుతున్నట్లు ఎమ్మిగనూరు డిపో ఇన్‌చార్జ్ డీఎం నాగరాజు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మట్లాడుతూ.. శ్రీశైలానికి 54 ప్రత్యేక బస్సు సర్వీసులు నడుస్తున్నాయన్నారు. అదేవిధంగా గురుజాల రామలింగేశ్వర క్షేత్రానికి శనివారం ప్రత్యేక బస్సు సర్వీసులు తిప్పుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తాగునీటి సౌకర్యం, కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల భద్రత కోసం ఎప్పటికప్పుడు సీసీ టీవీల మానిటరింగ్, బస్సుల రాకపోకల వివరాలు అనౌన్స్‌మెంట్ చేస్తున్నామని తెలిపారు. మంత్రాలయం నుంచి బెంగళూరుకు రాయితీ టికెట్‌పై తిప్పుతున్న స్టార్ లైన్ బస్సు సర్వీసు పట్ల ప్రజల మంచి స్పందన వచ్చిందన్నారు.



శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

నం.72, పూల బజార్, ఆదోని. ఫోన్: 08512-252922, 253838

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడం మేమనగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ బ్యాంక్ లి.. పూల బజార్, ఆదోనిలో బంగారు నగలు తాకట్టుపెట్టి రుణం పొందిన ప్రతి ఖాతాదారులు గడువు మీరిన పలుమార్లు కోరినను తిరిగి చెల్లించనందున దిగువ కనబరచిన షెడ్యూల్ ప్రకారం తేది: 06-03-2023 సోమవారం ఉదయం 10.15 నిమిషాలకు మా శాఖ ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును.

బంగారు నగల వేలం ప్రకటన

క్ర. సం.	బ్యాంక్ అకౌంట్ నం.	పేరు మరియు చిరునామా	నికర బరువు గ్రాముల్లో	స్థూల బరువు గ్రాముల్లో	లోన్ అమౌంట్
1	200230161051171	వడ్డె జమదగ్ని తండ్రి వి.నూనెప్ప, ఇ.నెం. 1/53/1, నారాయనపురం గ్రా, ఆదోని మం.	17.490	13.600	30,000.00
2	200230161062036	వడ్డె జమదగ్ని తండ్రి వి.నూనెప్ప ఇ.నెం. 1/53/1, నారాయనపురం గ్రా, ఆదోని మం.	4.580	3.300	11,000.00
3	200230161063796	బి.గంగప్ప తండ్రి ముక్కన్న ఇ.నెం. 1/46, హంటేబీడు గ్రా, ఆదోని మం.	13.020	9.000	30,000.00
4	200230161070441	యస్.మౌనిక భర్త దేవేంద్ర, ఇ.నెం. 21/405-15 ఆర్టీసీ కాలనీ, ఆదోని	7.160	5.200	17,000.00
5	200230161071128	జి.హనుమంతు తండ్రి జి.పంపాపతి, ఇ.నెం. 4-42 బిసి కాలనీ, పెద్దగోనెహాల్ గ్రా, హోలగుంద మం.	17.530	14.200	48,000.00
6	200230161071485	టి.శ్రీనివాసులు తండ్రి టి.నరసింహులు, ఇ.నెం. 6/177 మసీదుపురం గ్రా, ఎమ్మిగనూరు మం.	11.680	10.800	30,000.00
7	200230161076962	కె.నర్సప్ప తండ్రి కె.ఆంజనేయులు, ఇ.నెం. 1-115, బైచిగేరి, ఆదోని	31.610	24.500	80,000.00
8	200230161077854	జి.సర్దార్ తండ్రి జి.యూసుఫ్, ఇ.నెం. 23/380/సి, కార్వాన్‌పేట, ఆదోని	16.400	13.300	45,000.00
9	200230161081215	హరిజన వెంకటేష్ తండ్రి గోవిందప్ప, ఇ.నెం.2-113, ఉప్పరహాల్ గ్రా, కౌతాళం మం.	15.300	9.000	30,000.00
10	200230161081585	జి.హనుమంతు తండ్రి పంపాపతి, ఇ.నెం.4-42 బిసికాలనీ, పెద్దగోనెహాల్, హోళగుంద	14.350	9.000	30,500.00
11	200230161082797	బి.శేషగిరి తండ్రి బి.ఈరన్న ఇంగలదహాల్ గ్రా, ఆదోని	11.160	2.500	25,000.00
12	200230161082974	కె.రామక్రిష్ణ తండ్రి కె.తిమ్మప్ప ఇ.నెం.7/144, ఎస్‌సి కాలని, ఆదోని	5.150	3.700	12,000.00
13	200230161083864	పి.రమిజాబీ భర్త పి.దస్తగిరి, ఇ.నెం.1-55, నలకదొడ్డి, పత్తికొండ	22.830	18.600	63,000.00
14	200230161083909	ఐ.తిమ్మప్ప తండ్రి ఐ.ఉసేని, ఇ.నెం. 3/84, బిసి కాలనీ, వందవాగిలి, హోళగుంద	19.930	14.800	50,000.00
15	200230161087205	బి.లక్ష్మయ్య తండ్రి బి.ముక్కన్న బోయ వీధి, గజహల్లి గ్రా, హోళగుంద మం.	7.590	4.450	15,000.00
16	200230161087724	టి.వసంత కుమార్ తండ్రి టి.వీరభద్రప్ప ఇ.నెం. 1/58, మద్దిలింగడ హల్లి గ్రా	0.510	0.300	1,000.00
17	200230161089574	బి.రామాంజినేయులు తండ్రి చిన్న నర్సప్ప నగరూరు గ్రా, ఆదోని	5.810	5.500	18,000.00
18	200230161089585	మేకడోన ఉసేని తండ్రి నరసప్ప, ఇ.నెం. 3/127, ఇంగలదహాల్ గ్రా, ఆదోని	11.750	9.450	32,000.00
19	200230161089714	పింజరి మహబూబ్ బీ భర్త పి.ఖాజా సాబ్ ఇ.నెం. 1/47, బిసి కాలనీ, హానవాలు గ్రా, ఆదోని	11.220	8.550	29,000.00
20	20023016190225	కె.ఉచ్చ రెడ్డి తండ్రి కె.సోమిరెడ్డి, ఇ.నెం. 1-5, మరకట్టు గ్రా, ఆలూరు మం.	12.500	9.200	31,000.00
21	200230161090627	కె.రామక్రిష్ణ తండ్రి కె.తిప్పన్న, ఇ.నెం. 7/144, ఎస్‌సి కాలని, ఆదోని	26.500	22.200	75,000.00
22	200230161091114	హెచ్.నర్సప్ప తండ్రి హెచ్.ఈరన్న, ఇ.నెం. 1/28, మల్లహత్తి గ్రా, కౌతాళం మం.	5.800	5.500	18,000.00
23	200230161091935	ఎస్.లక్ష్మన్న తండ్రి ఎస్.చందప్ప, ఇ.నెం. 7-185, బిసి కాలనీ, హోళగుంద మం.	24.130	18.000	50,000.00
24	200230161092098	యస్.వీరేష్ తండ్రి వి.నరసింహులు, ఇ.నెం. 1/44 పాలెపాడు గ్రామం.	5.180	5.500	15,000.00
25	200230161092677	హనుమంతు తండ్రి బసప్ప, ఇ.నెం. 5/143, బిసి కాలనీ, గజ్జహల్లి గ్రా, హోళగుంద	4.930	3.850	13,000.00
26	200230161093561	బి.శంకర్ సింగ్ తండ్రి రామసింగ్, ఇ.నెం. 25/442 హవన్నపేట, ఆదోని	3.400	2.200	7,000.00
27	200230161094461	బి.దేవరాజ్ తండ్రి బి.మల్లయ్య, ఇ.నెం. 1/21 బిసికాలనీ, కారుమంచి గ్రా, ఆస్పరి మం.	22.920	16.600	56,000.00
28	200230161095628	బి.గాదిలింగ తండ్రి బి.భీమన్న, ఇ.నెం. 1/1, బిసి కాలనీ, సులువాయి గ్రా, హోళగుంద మం.	11.020	8.500	25,000.00
29	200230161096282	వి.నాగరాజు తండ్రి వి.నరసప్ప, ఇ.నెం. 2/35 చిన్నతుంబళం గ్రా, పెద్దకడబూరు మం.	7.560	4.500	15,000.00
30	200230161098237	హెచ్.శేకమ్మ భర్త ఈరన్న, ఇ.నెం. 4-114, గజ్జెహళ్ళి గ్రా, హోళగుంద మం.	5.070	3.800	10,000.00
31	200230161099571	కె.పెద్ద మధుసుధన్ తండ్రి కె.సత్యనారాయణ, ఇ.నెం.12/48-6-3-1, ఎస్‌సి కాలని, తొగలగల్లు గ్రా, ఆస్పరి మం.	18.190	14.800	50,000.00
32	200230161100302	బి.శ్రీనివాసులు తండ్రి బి.చిన్న హనుమంతు, ఇ.నెం. 3/9, వందవాగిలి గ్రా, హోళగుంద మం.	10.000	8.000	27,000.00
33	200230161100418	డి.సాహిదా బాను భర్త డి.ఎం.డి.ఇలియాస్, ఇ.నెం. 14/560, బి.ఖాజీపుర, ఆదోని	1.600	1.200	4,000.00
34	200230161100724	బి.దేవరాజు తండ్రి బి.మల్లయ్య, ఇ.నెం. 1/21, బిసి కాలనీ, కారుమంచి గ్రా, ఆస్పరి	20.790	17.100	58,000.00
35	200230161101018	ఎం.చంద్ర శేఖర్ తండ్రి ఎం.చిన్న ఈరన్న ఇ.నెం.5/11, ఎస్‌సి కాలని, నెరణికి గ్రా, హోళగుంద మం.	3.040	2.100	7,000.00
36	200230161101721	దిడ్డి గిరి మల్లయ్య తండ్రి డి.ఈరప్ప, ఇ.నెం. 2/230, దిడ్డి కాలనీ, హోళగుంద గ్రా	13.070	9.000	25,000.00
37	200230161102176	దార వలిబాష తండ్రి డి.హుస్సేన్ సాబ్, ఇ.నెం. 1/698, కోన్నిమొహల, ఆదోని-518301.	76.200	44.200	1,50,000.00
38	200230161102965	కుద్లూరు శ్రీనివాస్ తండ్రి కె.జీవరత్నం, ఇ.నెం.2/148, ఇంగలదహాల్, పి.చిన్నహరివాణం గ్రా, ఆదోని మం.	11.760	9.450	32,000.00
39	200230161103235	కల్లుభావి రామక్రిష్ణ తండ్రి కె.తిప్పన్న ఇ.నెం. 7/144, ఎస్‌సి కాలని, ఆస్పరి	15.320	12.650	43,000.00
40	200230161104192	కె.మహమ్మద్ రఫీక్ తండ్రి కె.హుసేనప్ప, ఇ.నెం.6/11, బిసికాలనీ, సులువాయి గ్రా, హోళగుంద మం.	15.000	12.000	40,000.00
41	200230161104468	బోయ మల్లమ్మ భర్త చంద్రప్ప, సులువాయి గ్రా, హోళగుంద మం.	11.450	7.500	25,000.00
42	200230161105177	వి.చాముండి D/o వి.నారాయణ, ఇ.నెం.21/153, కార్తి నగర్, ఆదోని	16.000	10.600	36,000.00
43	200230161105673	కె.కుబేర తండ్రి కె.నీలకంఠప్ప, ఇ.నెం.11/55, గుడి బజార్, బదినేహాళ్ గ్రా, కౌతాళం మం.	3.490	2.650	9,000.00
44	200230161105684	ముక్కప్ప తండ్రి తిమ్మప్ప, ఇ.నెం. 971, తొండేకల్ గ్రా, సిరిగుప్ప	4.380	2.200	6,000.00
45	200230161105751	కె.నాగరాజు ఆచారి తండ్రి కె.శివశంకరప్ప ఇ.నెం.2/78, కుంటనహాల్ గ్రా, కౌతాళం మం.	4.980	4.750	16,000.00

షరతులు, నిబంధనలు:

1 ఈ ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంక్ వారు పంపిన నోటీసులు ఏ కారణం చేతనైనా అందని యెడల నోటీసులు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.

2. ఖాతాదారుల్లో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింద ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.

3. వేలం నందు పాల్గొనదలచిన వారు తేది:06-03-2023 సోమవారం ఉదయం 10.15గంటల లోపు రూ.10,000 ధరవాత్తు చెల్లించిన తర్వాత ఐడీ ప్రూఫ్ ఇచ్చి నంబర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ధరవాత్తు చెల్లించి రిజిష్టర్ చేసుకున్న వ్యక్తిని మాత్రమే వేలం వేయు హాల్‌లోకి అనుమతించబడును.

4. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు కోల్పోదురు.

5. నగల బరువుకు, నాణ్యతకు బ్యాంక్ వారి పూచీ ఏమీ లేదు.

6. వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తానికి సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తాన్ని రాబట్టుకొనబడును.

7. ఇందలి ఖాతాదారులకు ఎవరైనా మిగతా అప్పులు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

8. ఈ ప్రకటనకు అయ్యే ఖర్చు పైన తెలిపిన ఖాతాదారుల నుంచి వసూలు చేయబడును.

గమనిక: ఏ విధమైన కారణము చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి అధికారము కలదు.

తేది: 17-02-2023, స్థలం: ఆదోని సం/- సీఈఓ. శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥, ఆదోని